GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 15-05-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# రంగు రంగుల అవతారాలతో వస్తే ప్రజలు నమ్మరు!

- పదేళ్లు రైతులను గోసపెట్టి.. ఇప్పుడు 'సోల్లు' పురాణమా?
- నాడు సంకెళ్లు వేసిన వారు నేడు కపట ప్రేమ చూపుతున్నారు
- ఏదులాపురం మున్సిపాలిటీ క్లస్టర్-1 ప్రజా దర్బార్ లోమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యలు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:**

పదేళ్ల అధికార దాహంలో పేదవాడిని విస్మరించి, నాడు రైతుల చేతులకు సంకెళ్లు వేసిన వారు.. నేడు రంగు రంగుల అవతారాలతో వస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో జరిగిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' క్లస్టర్-1 సమావేశంలో ఆయన ముఖ్యాతిథిగా పాల్గొని ప్రసంగించారు.

2లో

**చేతల్లో చూపిస్తున్నాం..**

సోల్లు పురాణం చెప్పే ప్రభుత్వం మాది కాదు. చేతల ప్రభుత్వం. ఇప్పటికే 73 వేల ఉద్యోగాలు ఇచ్చాం. నిరుద్యోగులకు త్వరలోనే మరిన్ని శుభవార్తలు చెబుతాం. గత ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను కాగితాలకే పరిమితం చేస్తే, మేము ఒక్క రూపాయి అవినీతి లేకుండా 5 లక్షల ఆర్థిక సాయం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో వేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ 15 వార్డుల కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మేడిచెరువుకు మోక్షమేది?

- అటవీ అభ్యంతరాలతో నిలిచిన చెరువు కట్ట పనులు
- సాగునీరు లేక 500 ఎకరాలు బీడయ్యే ముప్పు
- మంత్రి వివేక్, అధికారులకు రైతుల వినతి

3లో

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుంది

- పలు పాఠశాలల్లో బడిబాట కార్యక్రమం...
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం...
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు
- విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ పి మదన్మోహన్
- జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ

6లో



# మైనర్ బాలికకు సత్వర న్యాయం జరగాలి : సునీత బాలరాజ్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మైనర్ బాలికపై దారుణ ఘటనకు నిరసనగా మీర్పేట్ బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్ ఆధ్వర్యంలో ప్రశాంతి హిల్స్ డివిజన్లో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకున్న ఒక దారుణ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోందన్నారు. ఒక మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటన మహిళా సంఘాలు, ప్రజాసంఘాలు, సామాజిక వర్గాలను కలవరపరుస్తోందని పేర్కొన్నారు. ఈ ఘటనలో సంబంధిత వ్యక్తులు ప్రభావశీల రాజకీయ కుటుంబానికి చెందినవారనే ఆరోపణలు రావడం మరింత ఆందోళన కలిగించే విషయమన్నారు. ప్రజలు న్యాయం కోరుతూ నిరసనలు, ధర్నాలు నిర్వహిస్తుంటే, ఆందోళన చేస్తున్న వారిపైనే పోలీసులు చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ఒక మైనర్ బాలికకు న్యాయం జరగాల్సిన సమయంలో రాజకీయ ప్రభావాలు, అధికార దుర్వినియోగం చోటుచేసుకుంటున్నాయనే అనుమానాలు ప్రజల్లో పెరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు ఎవరినైనా కాపాడే ప్రయత్నం చేయకుండా బాధితురాలికి న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన వారు ఎవరివారైనా, ఎంత పెద్ద నాయకుల కుటుంబాలకు చెందిన వారైనా చట్టం ముందు సమానమే కావాలని అన్నారు. మహిళల భద్రత విషయంలో రాజకీయాలకు అతీతంగా న్యాయం ప్రధానంగా నిలవాలని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతును అణిచివేయడం సరైంది కాదని, ప్రజల ఆవేదనను



వినకుండా నిరసనలను అణచివేయడం పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేస్తుందని అన్నారు. మహిళలపై దాడులు, చిన్నారులపై అత్యాచారాలు జరిగితే సమాజం మొత్తం బాధ్యతగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలంటే మహిళలకు భద్రత, ప్రజలకు న్యాయం, చట్టంపై విశ్వాసం బలపడాలని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే విధంగా ప్రభుత్వాలు వ్యవహరించకూడదన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల మహిళా నాయకులు ముందుకు వచ్చి బాధితురాలికి మద్దతుగా నిలవాలని కోరారు. ఒక సామాన్య కుటుంబానికి చెందిన మైనర్ బాలికకు కూడా న్యాయం జరిగేలా ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి, బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శీను నాయక్, అనిల్ కుమార్ యాదవ్, సిద్దాల అంజయ్య, గోపి యాదవ్, సింగం రాజు, పద్మ, సుజాత, మాధవి, రాధా, లక్ష్మి, సహస్ర, బుచ్చమ్మ, రాధిక, సుప్రియ, మణెమ్మ, అంజలి, సుజన్య తదితరులు పాల్గొన్నారు.



# రంగు రంగుల అవతారాలతో వస్తే ప్రజలు నమ్మరు!

ప్రతిపక్షాల తీరును ఎండగడుతూ.. నాడు అధికారంలో ఉండి వరి వేస్తే ఉరి అని రైతులను భయపెట్టిన దొరవారు, నేడు రైతుల కోసం పోరాడుతున్నామంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. దోసెల్లో మొక్కలు పెట్టుకుని, కుండలకు పూతలు పూస్తూ ఫోటోలకు ఫోజులిస్తే ప్రజలు మోసపోరు. మీ పదేళ్ల పాలనలో అధికారులు ఏనాడూ పేదల వద్దకు రాలేదు, కానీ ఈనాడు మేమే స్వయంగా ప్రజల గడప వద్దకు వచ్చి అప్లికేషన్లు తీసుకుంటున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

**విషం కక్కుతున్న విపక్షాలు..**

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు ఒంటి నిండా విషాన్ని నింపుకొని రోడ్ల వెంట విషం కక్కుతున్నాయని మంత్రి మండిపడ్డారు. మూడు నాలుగు సార్లు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా మీకు జ్ఞానం రాలేదు. కుట్రలు, కుతంత్రాలతో ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని చూస్తే మీ కన్న కలలు కలలుగానే మిగిలిపోతాయని బీఆర్ఎస్ ను ఉద్దేశించి అన్నారు. ప్రజా దీవెనలు ఉన్నంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ ఏమీ చేయలేరన్నారు. హెచ్చరించారు.

# లింగోజిగూడెం జడ్.పి.హెచ్.ఎస్ లో బడిబాట కార్యక్రమం

**చౌటుప్పల్,మే 14, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం, లింగోజిగూడెం జడ్.పి.హెచ్.ఎస్ లో బడి బాట కార్యక్రమంలో భాగంగా మెగా తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, విద్యా ప్రమాణాల మెరుగుదల, నూతన అడ్మిషన్లు, పాఠశాల అభివృద్ధి వంటి కార్యక్రమాల మీద తల్లిదండ్రులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ లావణ్య సురేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తల్లిదండ్రులు సహాయ సహకారాలు




అందించాలని కోరారు. ప్రభుత్వ అందిస్తున్న ఉచిత విద్య, పుస్తకాలు, యూనిఫాంలు,మధ్యాహ్నం భోజనం వంటి సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్, మాధవ రెడ్డి, అరుణ, పురుషోత్తమ చారి, విజయలక్ష్మి, రమేష్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాలు తేమశాతం వంకతో భారీగా కోతలు పెడుతున్న మిల్లర్లు

**ఆత్మకూరు(ఎం)మే14/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజు భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలంలోని ఐకెపి సెంటర్లను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని తాలు తేమశాతం ఎక్కువగా ఉందని మిల్లర్లు వంక చెప్తూ లారీలలో దిగుమతి చేసుకోకుండా రైతులను మోసం చేస్తూ బస్తాకు 42 కిలోల తూకం వేసుకొని కూడా మిల్లర్ దించుకోకపోవడం వల్ల లారీలు రాక రైతులు నష్టపోతున్నారు.ఆరు నెలలు కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి రెండు నెలల నుండి కళ్ళల్లో వత్తులు వేసుకుని పడి కాపులు కాస్తున్నారు.వానకి తడుస్తూ ఎండుతూ నష్టపోతున్న రైతులు ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర విడి కొనుగోలు వేగవంతం చేయాలి. 40 కిలోల తూకమే జోకాలీ లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటి ముందు ధాన్యం రాశులు నిరసన తెలుపవలసిన పరిస్థితి వస్తుంది. ఈ కార్యక్రమంలో పార్టీ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, కిసాన్ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు అంబోజు అంజయ్య, బిజెపి మండల కోశాధికారి బూడిది నరసింహ,బిజెపి నాయకులు లోడి వెంకటయ్య, ఎలగందుల శీను, శెట్టిపెల్లి కుమార్,గజ్జెల్లి మధు, తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన గోలి శ్రీనివాస్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (వెల్దండ) :** ఆలయాలు ఆధ్యాత్మిక నిలయాలని, ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వెల్దండ మండలం ఉబ్బల గట్టు తాండ గ్రామపంచాయతీ జానలా గడ్డ తాండ హలో గురువారం ఆయన పర్యటించారు. గ్రామంలో తుల్జా భవానీ గుడి నిర్మాణానికి గోలే శ్రీనివాస్ రెడ్డి రూ. 25 వేలు విరాళం అందజేశారు. మరియు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు నాగులు నాయక్ రూ. 10వేలు రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ వెల్దండ మండల అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, జిల్లా నాయకులు నాగులు నాయక్, జోగయ్య, మాజీ ఎంపిటిసి జ్యోతి నిరంజన్, చెరుకూరు సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,మాజీ సర్పంచ్ సాజ్య నాయక్, శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ అంజి



నాయక్, కొమ్ము నాగయ్య, అశోక్,అంజి మాస్టర్, శంకర్, ప్రవీణ్, గోప్య,హనుమతు, రాగ్య,లాలు, తావుర్య,సూర్య,సుమన్, శ్రీను,వార్డు సభ్యులు ఆనంద్,రమేష్, జంగయ్య,తాండ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** క్రీడాకారులు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ మున్సిపల్ వైస్ చైర్మన్ సూచించారు. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని మిలీనియం ప్రైవేట్ పాఠశాల ఆవరణలో సీనియర్ క్రీడాకారుడు మబ్బు భానుప్రకాష్, సైదులు ఏర్పాటు చేసిన బీఎస్ క్రికెట్ అకాడమీ ను గురువారం హైదరాబాద్ సిటీ క్రికెట్ క్లబ్ ప్రధాన శిక్షకుడు అహ్మద్, హైదరాబాద్ జట్టు రంజీ క్రీడాకారుడు మొహమ్మద్ అలీ, అండర్ 19 క్రీడాకారుడు మొహమ్మద్ నుమాన్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో సీనియర్ క్రీడాకారులు మబ్బు భానుప్రకాష్, సైదులు క్రికెట్ అకాడమీ నెలకొల్పడం క్రీడాకారులకు శుభ పరిణామమని అన్నారు. గ్రామీణ, పట్టణ క్రికెట్ క్రీడాకారులు బీఎస్ క్రికెట్ అకాడమీను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు మబ్బు రామరాజు, నాజియా మక్బూల్, అస్మిత చంద్రకాంత్ రెడ్డి, మిలీనియం పాఠశాల కరస్పాండెంట్ గోకమల్ల కరుణాకర్, ప్రిన్సిపల్ దీపిక, సీనియర్ క్రీడాకారులు ఇంతియాజ్ ఖాన్, జహీర్, సాయి, బీఎస్ క్రికెట్ అకాడమీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి మినీ స్టేడియంలో వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం ప్రారంభం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** వేసవి శిక్షణ శిబిరాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్ సూచించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన వేసవి ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని కల్వకుర్తి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో నిర్వహించే క్రికెట్ శిక్షణ శిబిరాలు క్రీడాకారులకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన వేసవి క్రికెట్ శిక్షణ శిబిరాన్ని గ్రామీణ, పట్టణ క్రీడాకారులు వినియోగించుకొని రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి క్రికెట్ అసోసియేషన్ సభ్యులు సింగం విజయ్ గౌడ్, సుధాకర్, వీరెడ్డి మాధవరెడ్డి,నవీన్, జహీర్, మహేష్ రెడ్డి, షఫీ, రాజు,సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




# ఎంసీసీని ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవాలి

- రియల్ ఎస్టేట్ కుట్రలను అడ్డుకోవాలి
- కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలి: హెచ్ఎంఎస్



**మంచిర్యాల, మే 14 (క్రైమ్ మిర్రర్) :** మంచిర్యాల సిమెంట్ కంపెనీ (ఎంసీసీ-గతంలో ఉన్న ఏసీసీ)ని రాష్ట్ర ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని పునరుద్ధరించాలని హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్)జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. కంపెనీ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు మళ్లించే ప్రయత్నాలను ప్రభుత్వం అడ్డుకోవాలని కోరింది. జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తాటిపర్తి సాయి కృష్ణ మాట్లాడుతూ.. పరిశ్రమను కావాలనే నష్టాల్లోకి నెట్టి, సుమారు 438 ఎకరాల విలువైన భూములను రియల్ ఎస్టేట్‌కు వినియోగించేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఈ భూముల్లో లేఅవుట్లు, వెంచర్లు లేదా ఇతర వాణిజ్య కార్యకలాపాలకు అనుమతులు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. పరిశ్రమ మూతపడటంతో వేలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయాయని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకుని ప్లాంట్‌ను పునరుద్ధరిస్తే స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అభిప్రాయపడ్డారు. గతంలో పరిశ్రమలో పనిచేసిన కార్మికుల జీతాలు, పీఎఫ్, గ్రాట్యుటీ బకాయిలు ఇప్పటికీ చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకు వేలం ద్వారా వచ్చే నిధుల్లో మొదటి ప్రాధాన్యత కార్మికుల బకాయిల చెల్లింపుకే ఇవ్వాలని కోరారు. నిరుద్యోగులను విదేశాలకు పంపుతామని చెప్పే పాలకులు, కళ్లముందే మూతపడుతున్న పరిశ్రమలను కాపాడటంలో ఎందుకు విఫలమవుతున్నారని ప్రశ్నించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి, కార్మిక శాఖ మంత్రి వెంటనే స్పందించి కార్మిక సంఘాలతో సమీక్ష సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి ప్లాంట్ పునరుద్ధరణపై స్పష్టమైన ప్రకటన చేయకపోతే జిల్లావ్యాప్తంగా కార్మికులు, నిరుద్యోగ యువత, ప్రజాసంఘాలను ఏకం చేసి భారీ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో హెచ్ఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి షఫీ, నాయకులు దున్నపోతుల రమేష్, పల్లపు శ్రీనివాస్, పురాణపు క్రాంతి, అనంతుల మహేష్, ఎండి అలీ, చల్ల సురేష్, ఎండి షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# మేడిచెరువుకు మోక్షమేది?

- అటవీ అభ్యంతరాలతో నిలిచిన చెరువు కట్ట పనులు
- సాగునీరు లేక 500 ఎకరాలు బీడయ్యే ముప్పు
- మంత్రి వివేక్, అధికారులకు రైతుల వినతి



**మందమర్రి, మే 14 (క్రైమ్ మిర్రర్):** మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామంలోని మేడి చెరువు పునర్నిర్మాణ పనులు నిధులు మంజూరైనా ప్రారంభం కాకపోవడంతో ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువు తూము, కట్ట మరమ్మతులను వెంటనే చేపట్టాలని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్, డీఎఫ్‌వో, ఇరిగేషన్ అధికారులను రైతులు కోరారు. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు మేడి చెరువు కట్ట తెగిపోవడంతో తూము పూర్తిగా దెబ్బతింది. దీంతో సాగునీటి సరఫరా నిలిచిపోయి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి చెరువు పునర్నిర్మాణం కోసం రూ.14.80 లక్షలు మంజూరు చేయించారు. గతేడాది డిసెంబర్‌లో టెండర్లు పూర్తి చేసి గుత్తేదారుకు పనుల అనుమతులు ఇచ్చినా.. ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని రైతులు తెలిపారు. పనులు ఎందుకు ప్రారంభించలేదని గుత్తేదారును ప్రశ్నించగా అటవీశాఖ అధికారుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని చెప్పినట్లు రైతులు పేర్కొన్నారు. వందల ఏళ్ల క్రితం కాకతీయుల కాలంలో నిర్మించిన ఈ చెరువు అటవీ ప్రాంతంలోని వన్యప్రాణులకు ప్రధాన నీటి వనరుగా ఉపయోగపడుతోందని తెలిపారు. ఈ చెరువు నిండితేనే గొలుసుకట్టు విధానంలో గ్రామంలోని ఊర చెరువుకు నీరు చేరుతుందని, ఈ రెండు చెరువుల కింద సుమారు 500 ఎకరాల ఆయకట్టు భూమి సాగులోకి వస్తుందని రైతులు పేర్కొన్నారు. పనులు ఆలస్యమైతే సాగుభూములు బీడుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని మేడి చెరువు పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బొక్కలగుట్ట సర్పంచ్ మాసు శ్రీనివాస్, వార్డు సభ్యులు బలికొండ కిషన్, గుండరాజం తదితర ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

# కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి మున్సిపాలిటీలో మహబూబ్నగర్ చౌరస్తా నుండి శివాజీ చౌక వరకు రోడ్డు విస్తరణలో భాగంగా ఆర్టీసీ డిపో ఎదుట కల్వర్టు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ పాల్గొని ప్రారంభించారు. కల్వకుర్తి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పార్టీలకతీతంగా అందరూ కలిసిమెలిసి కల్వకుర్తి మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధికి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్, కౌన్సిలర్స్ కొల్లోజు రాజేష్, ఎజాస్, నాయకులు రమాకాంత్ రెడ్డి, మక్బూల్, వర్కాల భాస్కర్ రెడ్డి, బృంగి ప్రవీణ్, బంగారి, కేశవులు, సంతు యాదవ్, పురుషోత్తం, ముక్తార్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, నరేందర్ మహేష్, పవన్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు చేరువగా ప్రాథమిక వైద్యం

- చెన్నూరులో డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్. అనిత ఆకస్మిక తనిఖీలు
- వడదెబ్బ నివారణపై ప్రజలకు అప్రమత్తత సూచనలు



**మంచిర్యాల మే 14 (క్రైమ్ మిర్రర్):** జిల్లాలో ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్. అనిత పేర్కొన్నారు. గురువారం చెన్నూరులోని బస్తీ దవాఖానా, నిర్మాణంలో ఉన్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భీమారం, అంగరాజుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆమె ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు.చెన్నూరు మున్సిపల్ పరిధిలో నిర్మాణంలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ భవన పనులను డీఎంహెచ్‌వో పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. భవనం పూర్తయితే స్థానికులకు మెరుగైన వైద్య సేవలు సులభంగా అందుతాయని తెలిపారు.పర్యటన సందర్భంగా వైద్య సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. ఉపకేంద్రాల్లో సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రతి ఇంటికీ వెళ్లి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా 30 ఏళ్ల పైబడిన వారికి బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి అసంక్రమణ వ్యాధుల పరీక్షలు నిర్వహించి వివరాలు నమోదు చేయాలని సూచించారు.గర్భాశయ క్యాన్సర్ నివారణలో భాగంగా 14 ఏళ్లు నిండిన బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయడంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మహిళా సంఘాలు సహకరించాలని డాక్టర్ అనిత కోరారు.జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని, ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు, చిన్నపిల్లలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అన్ని గ్రామాల్లో ఆశా కార్యకర్తల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వరి కొనుగోలు కేంద్రాల్లో పనిచేసే రైతులు, కూలీలు తప్పనిసరిగా ఓఆర్ఎస్ వినియోగించాలని సూచించారు. వ్యాధులు ప్రబలకుండా మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుని పనిచేయాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ముస్తాఫా, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్లు

- శిక్షణ పూర్తి చేసిన 13 మంది మహిళా ఉద్యోగులు




**మందమర్రి మే 14 .(క్రైమ్ మిర్రర్):** సింగరేణి చరిత్రలో తొలిసారిగా భారీ డంపర్ల ఆపరేటర్లుగా మహిళలకు అవకాశం కల్పించేందుకు యాజమాన్యం చర్యలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కఆదేశాల మేరకు మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. భారీ వాహనాల డ్రైవింగ్ శిక్షణ కోసం ఆసక్తి గల మహిళా ఉద్యోగులకు సిరిసిల్లలో ప్రత్యేక శిక్షణ అందించగా, 13 మంది విజయవంతంగా పూర్తి చేశారు. త్వరలో విడుదలయ్యే డంపర్ ఆపరేటర్ల నియామకాల్లో వీరికి అవకాశం కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు.పురుషులకు మాత్రమే పరిమితమైన క్లిష్టమైన పనుల్లో మహిళలకు కూడా అవకాశాలు కల్పించడం సింగరేణిలో విప్లవాత్మక మార్పుగా భావిస్తున్నారు.

# తక్షణమే బండి భగీరద్ ను అరెస్టు చేసి శిక్షించాలి

- సిపిఐ(ఎం)ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్
- బండి బగీరద్ దిష్టిబొమ్మ దగ్ధం.



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఇటీవల ఒక మైనర్ బాలికకు మద్యం తాగించి హత్యాచారానికి పాల్పడ్డ బండి భగీరథ్ ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ టి రోడ్ వద్ద బండి భగీరథ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు . ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తనయుడు బండి భగీరద్ తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇలాంటి నీచానికి పాల్పడటం సిగ్గుచేటు అని ఈ ఘటనను యావత్తు దేశ ప్రజలందరూ ఖండిస్తున్నా కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లు అయినా లేదని నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. బండి సంజయ్ భావోద్వేగ ప్రసంగాల ద్వారా కొడుకు క్రూరుడుగా మారడని, బండి సంజయ్ ప్రసంగాల్లో కూల్చటం, చీల్చడం,తొక్కడం, చంపడం, శివాలు, శవాలు అని రెచ్చగొట్టే మాటలు మాట్లాడటం వల్ల కుమారుడు కూడా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ నేను ఏ నేరం చేసిన నన్ను ఎవరు ఏమి చేయలేదు అహంకారంతో తన తండ్రి తన వెనుక ఉన్నాడని భరోసాతో నన్ను కాపాడుతాడు అని నమ్మకంతో ఇలాంటి నిజమైన పనులకు ఒడిగడుతున్నాడని అని ఆరోపించారు. గతంలో కూడా తన తోటి విద్యార్థుల పై అరాచకంగా దాడి చేసిన ఘటనలు కూడా మన ముందున్నాయని అప్పుడే అతనిపై చర్య తీసుకుని ఉంటే ఇప్పుడు ఈ నేరానికి పాల్పడి ఉండేవాడు కాదని ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం అతనిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి పదవికి బండి సంజయ్ రాజీనామా చేయాలని లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వం అతన్ని పదవి నుంచి తొలగించాలని నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మహిళల పట్ల బిజెపి పార్టీ ఎంత చులకన భావంతో ఉన్నదో ఎంత లెక్కలేని తనంతో ఉన్నదో అనేక ఘటనలు రుజువు చేస్తున్నాయని బిజెపి నాయకులు ఒక్కొక్కలుగా మహిళలపై విరుచుకుపడుతున్నారని మహిళలకు చదివు ఎందుకని మాట్లాడుతున్నారని మహిళలు రాజకీయాల్లోకి రాకూడదని కుట్రబుద్ధితో మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా అమలు చేయడం లేదని ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు దొంగల తిరుపతిరావు, భుక్యా శ్రీనువాసురావు, పి నాగసులోచన, ఉపేంద్ర, మాజీ కార్పొరేటర్లు యర్రా గోపి, ఎల్లంపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణికి పూర్వవైభవం తీసుకొస్తాం

- కొత్త గనులు,ఉద్యోగాలే ప్రభుత్వ లక్ష్యం
- లక్ష మంది ఉద్యోగాలను కాపాడిన ఘనత 'కాకా'దే..
- ఆర్కేపీ ఓపెన్‌కాస్ట్-2తో 5 వేల మందికి ఉపాధి
- గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి



**మందమర్రి, మే 14 (క్రైమ్ మిర్రర్):** సింగరేణి సంస్థను లాభాల బాటలో నడిపించి, కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పూర్వవైభవం తీసుకొస్తామని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. మందమర్రి ఏరియాలోని కేకే-5 గనిపై శ్రమశక్తి అవార్డు గ్రహీతల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సింగరేణి అభివృద్ధి కోసం కార్మికులు, అధికారులు సమిష్టిగా, బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికులతో తన తండ్రి, దివంగత నేత వెంకటస్వామి (కాకా)కి విడదీయరాని అనుబంధం ఉండేదని మంత్రి గుర్తుచేశారు. గతంలో సంస్థ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు కేంద్రం నుంచి రూ. 400 కోట్ల నిధులు ఇప్పించి, లక్ష మంది కార్మికుల ఉద్యోగాలను నిలబెట్టిన ఘనత కాకాకే దక్కుతుందన్నారు. అదే స్ఫూర్తితో ప్రస్తుత ప్రభుత్వం కూడా కోల్ బ్లాక్ టెండర్లలో సింగరేణి పాల్గొనేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు.కొత్త గనుల ఏర్పాటు ద్వారా నిరుద్యోగులకు పెద్దపీట వేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. "ఆర్కేపీ ఓపెన్‌కాస్ట్ ఫేజ్-2 ద్వారా సుమారు 5 వేల మందికి ఉపాధి లభిస్తుంది. అటవీ శాఖ అనుమతులు రాగానే గనిని ప్రారంభిస్తాం" అని పేర్కొన్నారు.కార్మికుల చిరకాల సమస్యలైన పెర్క్స్, ఆదాయపు పన్ను అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, రిటైర్డ్ కార్మికులకు రూ. 10 వేల పెన్షన్ వచ్చేలా ఎంపీ వంశీకృష్ణ పార్లమెంటులో కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాల పెంపును త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.శ్రమశక్తి అవార్డు గ్రహీతలు ఏడుకోల పవన్ కుమార్, పుల్లూరి లక్ష్మణ్‌లను మంత్రి శాలువాలతో సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం గనిపై కార్మికులతో కలిసి రక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ, కార్మిక సంఘాల నాయకులు, గని అధికారులు,కార్మికులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సాయం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ):** వెల్దండ మండలం చేదురుపల్లి గ్రామానికి చెందిన లింగమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యం తో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గురువారం గ్రామానికి వెళ్లి లింగమ్మను పరామర్శించి, వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వెల్దండ మండల అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, జిల్లా నాయకులు నాగులు నాయక్, జోగయ్య, మాజీ ఎంపిటిసి జ్యోతి నిరంజన్, చెరుకూరు సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ అంజి నాయక్, కొమ్ము నాగయ్య, అశోక్, అంజి మాస్టర్, శంకర్, ప్రవీణ్, సుమన్, శ్రీను,వార్డు సభ్యులు ఆనంద్,రమేష్, జంగయ్య,మాజీ ఎంపిటిసి భీమయ్య,చేర్కూర్ మాజీ ఉప సర్పంచ్ నరసింహ, చెదురుపల్లి సర్పంచ్ దస్సింగ్, ఉప సర్పంచ్ సహదేవ, శివ, రాజు జానీ, మహేష్,పోతేపల్లి డీలర్ వెంకటయ్య,మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా వాతావరణం కల్పిస్తున్నాం..!

- పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- డీఈఓ రమేష్ కుమార్




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల సందర్భంగా గురువారం బిజినపల్లి మండల కేంద్రంలోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ ముఖ్య అతిథిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం అత్యంత అవసరమని తెలిపారు. విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత పెంపొందించే సాధనమని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని డిఇఓ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్య, స్మార్ట్ క్లాస్‌రూములు, ఆంగ్ల మాధ్యమ బోధన, మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వంటి పథకాల ద్వారా విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని పిల్లలను ప్రతిరోజూ ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతం పెరగడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని, పిల్లల చదువుపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని డీఈఓ రమేష్ కుమార్ అన్నారు. పిల్లలలో మొబైల్ ఫోన్ సోషల్ మీడియా వినియోగాన్ని తగ్గించి, చదువుపై దృష్టి కేంద్రీకరించేలా తల్లిదండ్రులు మార్గనిర్దేశనం చేయాలని కోరారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ఉన్నత లక్ష్యాల వైపు ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు, విద్యార్థుల విద్యా పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై తల్లిదండ్రులతో చర్చించారు. పాఠశాలల్లో పరిశుభ్రత, హరిత వాతావరణం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని డీఈఓ సూచించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం మండల కేంద్రంలో ప్రధాన వీధుల్లో జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న వసతులను విద్యా ప్రమాణాలను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్య అధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తేమ శాతం పరిశీలించి ధాన్యం తీసుకురావాలి: జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

- రైతుల సమస్యల పరిష్కారానికి అధికారులు అప్రమత్తంగా ఉండాలి: జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (ఊరుకొండ):** రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లే ముందు తప్పనిసరిగా తేమ శాతం సరిచూసుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి రైతులకు సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం రాచాలపల్లి గ్రామ పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గ్రామంలో వరి ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతు వద్దకు వెళ్లి పంట దిగుబడి, ధాన్యం నాణ్యత, కొనుగోలు కేంద్రాలకు తరలింపు ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూడడ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేస్తారని అలాగే ధాన్యంలో, రాళ్లు, మట్టి లేకుండా శుభ్రంగా ఉంచితే కొనుగోలు ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని వివరించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు జరుగుతుందని, ధాన్యం సేకరణ పూర్తైన తర్వాత 48 గంటల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని కలెక్టర్ తెలిపారు. రైతులు మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ధాన్యం తీసుకురావాలని సూచించారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ... రైతులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వెంటనే పరిష్కరించేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. అనంతరం గుడి గాని పల్లి గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న ప్రాథమిక పాఠశాల భవనాన్ని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రమాదకరంగా మారిన భవనాన్ని తొలగించి, నూతన పాఠశాల భవన అనుమతులు ఇవ్వాలని కోరగా, అందుకు అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం, పీడీ హౌసింగ్ సంగప్ప, డీపీవో శ్రీరాములు, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, ఉరుకొండ తహసీల్దార్ యూసుఫ్ అలీ, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బండి భగీరథుని వెంటనే అరెస్టు చేయాలి

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి



**చౌటుప్పల్, మే 14, క్రైమ్ మిర్రర్ :** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు మైనర్ పై లైంగిక దాడికి పాల్పడిన, ఫోక్సో కేసు నిందితుడు బండి భగీరథుని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్, మండల కమిటీల ఆధ్వర్యంలో గురువారం చౌటుప్పల్ బస్టాండ్ ఎదురుగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ... 17 ఏండ్ల బాలికను మానసికంగా, లైంగికంగా వేధిస్తున్నాడని కేసు నమోదైనప్పటికీ చర్యలు తీసుకోకపోవడం వెనక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కుమారుడి పై వచ్చిన ఆరోపణలు కప్పిపుచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. "బేటి బచావో "అని చెప్పే కేంద్ర ప్రభుత్వ పెద్దలు బండి సంజయ్ కుమారుడి విషయంలో ఎందుకు ఏమీ మాట్లాడట్లేదని ప్రశ్నించారు. ఫోక్సో కేసు ఉన్న నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, నాయకులు చీక సంజీవరెడ్డి, బత్తుల శ్రీశైలం గౌడ్, చీర్క అలివేలు, బోయ యాదయ్య, పొట్ట శ్రీనివాస్, ఆకుల ధర్మయ్య, కందగట్ల ఆనంద్, కొండే శ్రీశైలం, కొంతం శ్రీనివాస్ రెడ్డి, బత్తుల రామచంద్రం, బాలగోని బాలరాజు, ఫకీర్ పెంటారెడ్డి, జగ్గం అంజయ్య, పాల్గొన్నారు.

# నూతన ఎస్సైను సన్మానించిన బిజెపి నాయకులు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తికి బదిలీపై వచ్చిన నూతన ఎస్సై కురుమూర్తిని గురువారం కల్వకుర్తి మున్సిపాలిటీ అధ్యక్షుడు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కల్వకుర్తి ఎనలేని సేవలు చేసి పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆశిస్తున్నామని తెలియజేశారు. అలాగే కల్వకుర్తిలో గత కొంతకాలంగా స్పోర్ట్స్ బైకులతో త్రిబుల్ రైడింగ్ లతో ప్రజలను ఇబ్బంది పెడుతున్న బైకర్లపై దృష్టి సారించాలని కోరారు. అలాగే స్పెషల్ రైడ్ నిర్వహించి కల్వకుర్తిలో స్పోర్ట్స్ బైక్ కలిగి ఉన్న ప్రతి ఒక్కరిని కౌన్సిలింగ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు 11వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణ, సినియర్ నాయకులు వాగులదాస్ నరేష్ గౌడ్, ఉపాధ్యక్షులు అభిగౌడ్, ప్రధాన కార్యదర్శి నాప శివ, సోషల్ మీడియా లక్ష్మి నారాసింహ, భూత్ అధ్యక్షులు కూన ప్రవీణ్, పురం మహేష్వర్ రెడ్డి, శ్రీధర్, చింటూ పాల్గొన్నారు.





## డి.నాగారం ప్రభుత్వ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమం

- ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది...
- ఏఎంఓ జానీ ఆఫ్ఘాన్,మండల విద్యాధికారి ఈ.గురువారావు

**చౌటుప్పల్,మే14, క్రైమ్ మిర్రర్.** విద్యా వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని డి.నాగరం గ్రామంలో జడ్పీహెచ్ఎస్, ప్రైమరీ స్కూల్ లో గురువారం మెగా పేరెంట్ టీచర్ సమావేశంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎమ్ఓ జానీ ఆఫ్ఘాన్, మండల విద్యాధికారి ఈ గురువారావు పాల్గొని పాఠశాలలో అడ్మిషన్స్ పెంపు, పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, విద్యా ప్రమాణాల మెరుగుదల, నూతన అడ్మిషన్లు,పాఠశాల అభివృద్ధి వంటి కార్యక్రమాల మీద అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడం లో తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. తల్లిదండ్రుల తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని కోరారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎంఈఓ గురువారావు తెలిపారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహ రెడ్డి ,గ్రామ సర్పంచ్ గౌరీ శ్రీనివాస్, ఉన్నత పాఠశాల ఏఏపిసి చైర్మన్ ప్రియాంక, ప్రాథమిక పాఠశాల ఏఏపిసి చైర్మన్ సుగుణమ్మ, పంచాయతీ కార్యదర్శి పద్మజ పాల్గొన్నారు.

## నిరుపేద ముస్లిం యువతి వివాహానికి అండగా 2001/02 బ్యాచ్ విద్యార్థులు

- 42 వేల 603 రూపాయలు అందజేసిన విద్యార్థులు
- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునుగోడు
- విద్యార్థులను అభినందించిన పలువురు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ మే 14 :** మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001 - 02 సంవత్సరంలో 10 వ తరగతి పూర్తి చేసుకున్న ఎండి షాహేద ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటూ అనారోగ్యంతో బాధపడుతూ కూతురు వివాహం చేస్తుంది..సమస్యను తెలుసుకున్న తోటి విద్యార్థులు తమకు వీలు అయినంత మేర మొత్తం 42603 రూపాయలు జమ చేశారు. గురువారం రోజు మునుగోడు మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో జరిగిన షాహేద కూతురి వివాహంలో పాల్గొని కుటుంబసభ్యుల సమక్షంలో 42603 రూపాయలు అందజేసి మానవత్వం చాటుకున్నారు..ఈ సందర్భంగా పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు..ఆపదలో మేము ఉన్నాం అంటూ ఆదుకున్న నా తోటి విద్యార్థులకు షాహేద, కృతజ్ఞతలు తెలిపారు..ఆపదలో పేదింటి ఆడపిల్ల వివాహానికి తమ వంతుగా సహాయం అందించడం అభినందనీయం అని, అండగా నిలిచిన 2001 / 02 విద్యార్థులను పలువురు ప్రశంసించారు..ఈ కార్యక్రమములో పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, బొల్లు సైదులు, ఈద ప్రవీణ్, శ్రవణ్,గాలి సైదులు, జానీబేగం, శంకరమ్మ, శ్యామల,శాంతి, యాదయ్య,సైదులు పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుంది

- పలు పాఠశాలల్లో బడిబాట కార్యక్రమం...
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం...
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు
- విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ పి మదన్మోహన్
- జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ

**యాదాద్రి జిల్లా, మే 14,క్రైమ్ మిర్రర్ :** ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నందున విద్యార్థులను బడిలో చేర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. గురువారం భువనగిరి మండలం అనంతారం ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా తల్లిదండ్రుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులను చేర్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. విద్యా వారోత్సవాలలో భాగంగా పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను,100 శాతం హాజరు నమోదు చేసిన విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ పి.మదన్మోహన్ బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లిలో జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..విద్యార్థుల కోసం ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం నుంచి అల్పాహారాన్ని అందించడంతో పాటు, ఇంటర్మీడియట్ వరకు ఉచిత మధ్యాహ్న భోజనం అందించనున్నదని ఆయన అన్నారు. యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ.. ఉత్తమ ఫలితాలు వస్తున్న ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులు,ప్రజా ప్రతినిధులను కోరారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను,వారి తల్లిదండ్రులను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో







అధికారులు,ప్రజా ప్రతినిధులు,జిల్లా సెక్టోరియల్ అధికారులు పెసరు లింగారెడ్డి,షేక్ జానీ ఆఫ్ఘన్,సీ.హెచ్.రాధ,మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన టీజీ ఐసెట్-2026.. 91 శాతం అభ్యర్థుల హాజరు!

**క్రైమ్ మిర్రర్, నల్లగొండ బ్యూరో:** తెలంగాణ ఐసెట్ 2026 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షను రాష్ట్ర వ్యాప్తంగా 69 కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుంగా జరిగాయి. మూడు సెషన్లలో జరిగిన ఈ పరీక్షలలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి, పారదర్శకంగా నిర్వహించారు.

**91 శాతం అభ్యర్థుల హాజరు**

ఈ ఏడాది టీజీ ఐసెట్2026కు మొత్తం 56,206 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, అందులో 51,146 మంది పరీక్షకు హాజరయ్యారు. 5,060 మంది గైర్హాజరయ్యారు. మొత్తం హాజరు శాతం 91గా నమోదైంది. చివరి రోజు ఉదయం జరిగిన సెషన్‌కు 18,711 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, 17,056 మంది పరీక్ష రాశారు. ఈ సెషన్‌లో హాజరు శాతం 91.17గా నమోదైంది. సుమారు 1,652 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేదు. అంతకు ముందు మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఉపకులపతి, టీజీ ఐసెట్2026 చైర్మన్ ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అధికారుల సమక్షంలో ప్రశ్నాపత్రం సెట్ కోడ్ జని విడుదల చేశారు.

**నల్గొండ టీజీ ఐసెట్ కార్యాలయం నుంచి నిరంతర పర్యవేక్షణ**

పరీక్షా ప్రక్రియ మొత్తం నల్గొండలోని టీజీ ఐసెట్ కార్యాలయం నుంచి నిరంతరం పర్యవేక్షించారు. కన్వీనర్, కో-కన్వీనర్లు ప్రతి పరీక్షా కేంద్రం పనితీరును రియల్ టైమ్‌లో పరిశీలిస్తూ సమన్వయం చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. అధికారులు నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయడంతో పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా పూర్తయ్యాయి.

**అందరి సాకారంతో పరీక్షలు విజయవంతం- అల్వాల రవి**



టీజీ ఐసెట్-2026 పరీక్షలు ప్రశాంతంగా ముగియడం పట్ల కన్వీనర్ ఆచార్య అల్వాల రవి సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి అధికారులు, పరీక్షా సిబ్బంది, పరిశీలకులు, అభ్యర్థుల సహకారంతో పరీక్షను విజయవంతంగా నిర్వహించగలిగామని చెప్పారు. ప్రతి కేంద్రంలో సమన్వయం బాగా ఉండటంతో పరీక్షలు ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగాయన్నారు. ఈ పరీక్షల నిర్వాహణ కోసం సాంకేతిక సహకారం అందించిన టీసీఎస్ బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పరీక్షల నిర్వహణలో మీడియా ప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించారని అభినందించారు. విద్యుత్ శాఖ,టీజీఎస్ఆర్టీసీ సిబ్బంది కూడా పరీక్షల సమయంలో నిరంతర సేవలు అందించారని తెలిపారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు రవాణా సదుపాయాలు కల్పించడంలో ఆర్టీసీ కీలక పాత్ర పోషించిందన్నారు. మొత్తంగా టీజీ ఐసెట్2026 పరీక్షలు ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా ముగియడంతో అధికారులు, విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్,కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలు అర్ధరహితం

- చట్టం తన పని తాను చేసుకుంటుంది..
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో కాంగ్రెస్ అంటేనే రెడ్డిల పార్టీ అని బిఆర్ఎస్ అంటే దొరల పార్టీ అని బిజెపి అంటే బిసిల బడుగు బలహీన తాడిత పీడిత వర్గాల పార్టీ అని బిజెపి పార్టీ నుండి రెండుసార్లు ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్ కుమార్ పై బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అవాకులు చావాకులు పేల్చుతున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ ఒక ప్రకటనలో విమర్శించారు. ఒకపక్క కేంద్ర మంత్రి బండి సంజయ్ గారు తప్పు ఎవరు చేసిన తప్పేనని తన కొడుకు దోషిగా తేలితే శిక్షకు అర్హుడని బాహాటంగా చెబుతుంటే బండి సంజయ్ కుమార్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కొడుకు రాఘవ రామకృష్ణ అనే వ్యక్తికి ఫోన్ చేసి మీకు పని కావాలంటే నీ భార్యను నా పక్కలోకి పంపాలని ఆదేశాలు జారీచేస్తే రామకృష్ణ అనే వ్యక్తి జీర్ణించుకోలేక సోషల్ మీడియాలో లైవ్ లో ఆత్మహత్య చేసుకుంటే బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎందుకు ఖండించలేదని వనమా వెంకటేశ్వరరావును పార్టీ నుండి ఎందుకు సస్పెండ్ చేయలేదని ప్రశ్నించారు. బైంసాలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సాజిద్ ఒక హిందూ మహిళకు డబుల్ బెడ్ రూమ్ ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి హైదరాబాద్ తీసుకెళ్లి లాడ్జిలో అత్యాచారం జరిపిన విషయంలో బిఆర్ఎస్ పార్టీ ఎందుకు స్పందించలేదని అప్పుడు కేటీఆర్ సోయి లేదా అని అన్నారు.జూబ్లీహిల్స్ ఆమ్నెషియా పబ్ కేసులో ఒక కార్పొరేటర్ కొడుకు, వక్ఫ్ బోర్డు చైర్మన్ కొడుకు హోం మంత్రి మనవడు ఎంఐఎం ఎమ్మెల్యే కొడుకుతో పాటు అయిదుగురు కలిసి ఒక బాలికను బంజారాహిల్స్ లోని ఒక నిర్మానుశ్య ప్రదేశానికి తీసుకువెళ్లి సామూహిక అత్యాచారం చేసి వీడియోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేసినా కూడా అప్పటి టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు వారిని ఎందుకు అరెస్ట్ చేయలేదని అప్పటి దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆ అత్యాచారానికి సంబంధించి వివరాలు ఆధారాలతో సహా బయట పెట్టినందుకు కేటీఆర్ బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాల్లతో రఘునందన్ రావు గారి ఇంటి ముందు ధర్నా చేయించిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఆసిఫాబాద్ లో జాతర్లలో ఆటబొమ్మలు అమ్ముకునే టేకు లక్ష్మిని నలుగురు ముస్లిం యువకులు అడవిలోకి బలవంతంగా లాక్కెళ్ళి సామూహిక అత్యాచారం చేసి చంపితే ఆరోజు టిఆర్ఎస్ నాయకులు ఎందుకు మాట్లాడలేదని అన్నారు. కేటీఆర్ నియోజకవర్గంలోని ఒక సర్పంచ్ భర్త రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తన ఇంట్లో అద్దెకు ఉంటున్న ఎనిమిదేళ్ల గిరిజన బాలికపై అత్యాచారం చేసినప్పుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదని అన్నారు.కేటీఆర్ ఐటి శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఇంటర్మీడియట్ విద్యార్థుల పేపర్ల మూల్యాంకనం చేసే బాధ్యత డాల్ఫిన్ అనే సంస్థకు అప్పజెప్పితే ఆ సంస్థ చేసిన తప్పులకు 29 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు బలి అయితే ఆనాడు కేటీఆర్ ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ పబ్లిక్ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ గారిని చీరపట్టి లాగినప్పుడు ఆ కలెక్టర్ గారు ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తే కలెక్టర్ గారినీ బదిలీ చేసి చేతులు దులుపుకున్న ఘనత బిఆర్ఎస్ పార్టీదేనని అన్నారు. అప్పటి మరో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఒక ప్రభుత్వ కార్యక్రమంలో ఒక మహిళ ఎంపీడీవోను ద్వందర్థాలు వచ్చే విధంగా అక్కడ బాగానే ఊపినావు కానీ ఇక్కడ ఊపడం లేదని ప్రశ్నించి ఆ అధికారిని అవమానించినప్పుడు బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల నోళ్ళల్లో బెల్లం పెట్టుకున్నారా అని ప్రశ్నించారు.వరంగల్ ఎమ్మెల్యే మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని నవ్య అనే ఒక మహిళా సర్పంచ్ రోడ్డుమీదికి వచ్చి తన ఆవేదనను వ్యక్తం చేస్తే బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎందుకు స్పందించలేదని అన్నారు. బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే చిన్నం దుర్గయ్య శేజల్ అనే ఒక వాలంటీర్ పై లైంగిక దాడి చేసాడని శేజల్ అనే మహిళ వాలంటీర్ పోలీసు స్టేషన్లో మరియు మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేస్తే పట్టించుకోకపోవడం వల్ల చివరికి జాతీయ మానవ హక్కుల సంఘాన్ని సంప్రదించి ఢిల్లీలో జంతర్ మంతర్ లో నిరాహార దీక్ష చేసిన కూడా చిన్నం దుర్గయ్యను ఎందుకు సస్పెండ్ చేయలేదని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మంత్రులకు ఒకన్యాయం బండి సంజయ్ కి ఒక న్యాయమా అంటూ ప్రశ్నించారు.పాత బస్తీలోని చదర్ఘాట్ లో స్థానిక ఎమ్మెల్యే అనుచరుడు షకీల్ అనే వ్యక్తి మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడితే స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పజెప్పినప్పుడు కేటీఆర్ బిఆర్ఎస్ నేతలు ఎందుకు స్పందించలేదని ముస్లిములు బిఆర్ఎస్ పార్టీకి ఏమైనా మేనల్లుళ్లు అవుతారా అంటూ ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి బండి భగీరథ్ విషయంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారని ఆ దర్యాప్తు సంస్థ విచారణ జరిపి నివేదిక అందజేయకముందే అనవసరమైన ఆరోపణలు చేసి బండి సంజయ్ గారిని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక ఐదు నెలల క్రితం జరిగిన విషయాన్ని మోదీ తెలంగాణ పర్యటనకు ఒకరోజు ముందు బండి సంజయ్ కొడుడు వ్యక్తిగత విషయాలను తెరపైకి తీసుకొచ్చి దిగజారుడు రాజకీయాలకు బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయిస్తే బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు నానా యాగి చేస్తున్నాయని ముందస్తు బెయిల్ కు వెళ్లడం అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని తెలుసుకోవాలని అన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులకు సిగ్గు శరం ఉంటే నిజంగా అమ్మాయి మైనర్ అయితే అమ్మాయి యొక్క వివరాలను గోప్యంగా ఉంచాల్సింది పోయి ఆమె ఫోటోలు వీడియోలు మెసేజ్లు వైరల్ చేస్తున్న బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులపై ముందుగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు..

# న్యామంతాపూర్ లో ఘనంగా ఈదమ్మ బోనాలు

**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** కడ్తాల్ మండలం న్యామంతా పూర్ గ్రామంలో గురువారం ఈదమ్మ బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. బోనాలకు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ లు హాజరయ్యారు. న్యామంత పూర్ గ్రామానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే గారికి కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ గారికి ఆలయ కమిటీ సభ్యులు, న్యామంతా పూర్ గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈదమ్మ అమ్మవారిని దర్శించుకోని నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందించి, ఆశీర్వచనాలు అందజేశారు. నియోజకవర్గ



ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గారు భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బొప్పిడి గోపాల్ నరసింహ గౌడ్ మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహ రెడ్డి సులోచన సాయిలు మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ గ్రామ కమిటీ అధ్యక్షులు రమేష్ సత్యనారాయణ నాయకులు కృష్ణయ్య వెంకటేష్ పర్వతాలు సత్యం చందు నాగేష్ నరసింహ స్థానిక బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కుల సంఘం పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

- 1, 5 తరగతుల్లో సీట్ల భర్తీకి అవకాశం
- జూన్ 6 వరకు దరఖాస్తుల స్వీకరణ
- ఎస్సీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, మే 14 (క్రైమ్ మిర్రర్):** 2026-27 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం కింద 1వ, 5వ తరగతుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కుమార్ దీపక్ తెలిపారు. నాన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 1వ తరగతికి 91 సీట్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో 5వ తరగతికి 92 సీట్లు కేటాయించినట్లు వెల్లడించారు.షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థులు ఈ నెల 16 నుంచి జూన్ 6 సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయం, రూమ్ నంబర్-3లో దరఖాస్తులు అందజేయాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తు ఫారాలు కార్యాలయ పని వేళల్లో పొందవచ్చన్నారు. కుటుంబంలో ఒక అభ్యర్థికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని, గ్రామీణ ప్రాంతాల అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2 లక్షల లోపు ఉండాలని పేర్కొన్నారు.దరఖాస్తుతో పాటు జనన ధ్రువీకరణ పత్రం, కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డు లేదా ఆధార్ కార్డు జిరాక్స్, మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు సమర్పించాలని తెలిపారు. 1వ తరగతి విద్యార్థులు 2020 జూన్ 1 నుంచి 2021 మే 31 మధ్య జన్మించి ఉండాలని పేర్కొన్నారు. 5వ తరగతి ప్రవేశార్థులు 4వ తరగతి బోనఫైడ్, గత విద్యాసంవత్సర మార్కుల జాబితా నకళ్లు జతచేయాలన్నారు. అన్ని పత్రాలపై గెజిటెడ్ అధికారి ధ్రువీకరణ సంతకం ఉండాలని సూచించారు.జిల్లాలోని ఎస్సీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# 18 నుంచి మందమర్రి ఏరియాలో మల్టీ డిపార్ట్‌మెంటల్ మీటింగ్‌లు



**మందమర్రి, మే 14 (క్రైమ్ మిర్రర్):** సింగరేణి మందమర్రి ఏరియాలో ఈ నెల 18 నుంచి మల్టీ డిపార్ట్‌మెంటల్ మీటింగ్‌లు నిర్వహించనున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ తెలిపారు. ఈ మేరకు గురువారం సమీక్షా సమావేశం, ప్రెస్‌మీట్‌తో పాటు యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల మధ్య సమన్వయం పెంపొందించడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం లక్ష్యంగా సమావేశాలు చేపడుతున్నట్లు చెప్పారు. మందమర్రి ఏరియాలోని అన్ని గనులు, విభాగాల్లో సమావేశాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఉత్పత్తి, ఉత్పాదకత, నాణ్యత పెంపుపై ప్రధానంగా చర్చించనున్నట్లు తెలిపారు.సమావేశంలో ఎస్ఓ టు జీఎం జీఎల్ ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఎస్కే గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, ఏరియా ఇంజనీర్ ఈఅండ్ఎం బాలాజీ భగవతి, డీజీఎం పర్సనల్ అశోక్, డీజీఎం ఐడీ కిరణ్‌కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, గనుల మేనేజర్లు, సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# ఐ పి ఎల్ క్రికెట్ బెట్టింగ్ తో అప్పులు ...అవి తీర్చేందుకు గొలుసు దొంగగా మారిన ఆర్మీ జవాన్



నిందితుడి అరెస్టు...మూడు తులాల గొలుసు స్వాధీనం



క్రైమ్ మిర్రర్,మల్కాజిగిరి : క్రికెట్ బెట్టింగ్‌తో అప్పుల పాలై ఆర్మీ జవాన్ చైన్ స్నాచింగ్ కు పాల్పడిన సంఘటన పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మల్కాజ్గిరి ఏసిపి యాదగిరి రెడ్డి వివరాలు వెల్లడించారు. కడప జిల్లా సంబేపల్లె మండలం గోరవండ్లపల్లి గ్రామానికి చెందిన కుర్రపోతుల రెడ్డి శేఖర్ (31) ఆర్మీలో జనరల్ డ్యూటీ జవాన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రస్తుతం అల్వాల్‌లోని త్రిశూల్ లైన్ ఆర్మీ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్నాడు. ఇటీవల కాలంలో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్‌ల వల్ల శేఖర్ బెట్టింగులు వేసి భారీగా అప్పులు చేసినట్లు పోలీసులు తెలిపారు. అప్పులు తీర్చేందుకు మార్గం లేక సులభంగా డబ్బు సంపాదించాలనే దుర్బుద్ధితో చైన్ స్నాచర్‌గా మారాడు. సినిమా ఫక్కీలో బైక్ నంబర్ ప్లేట్ మార్చి ఈ నెల 10వ తేదీన తన పల్సర్ బైక్ అసలు నంబర్‌గా 04 డీఠ 7477 కాగా దానిపై ఇూ 04 ఇూఇ 8474 అనే నకిలీ నంబర్ స్టిక్కర్‌ను అంటించి నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సప్తగిరి కాలనీలో ఒంటరిగా వెళ్తున్న జొన్నగడ్డ యోగేందర్ మణి మేఘుల (57) గృహిణిని చిరునామా అడుగుతున్నట్లు నటించి ఆమె మెడలోని మూడు తులాల నల్లపూసల గొలుసును తెంచుకుని పరారయ్యాడు.

బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న నేరేడ్మెట్ పోలీసులు మల్కాజిగిరి డిసిపి శ్రీధర్ పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్, ఎస్సై చంద్రశేఖర్ సిబ్బందితో కలిసి నిందితుడు పారిపోయిన మార్గాల్లోని సుమారు 150 సీసీ కెమెరాలను సహాయం తో సాంకేతిక ఆధారాల సేకరించినట్లు ఏసిపి తెలిపారు. నిందితుడు వాడింది నకిలీ నంబర్ ప్లేట్ అని గుర్తించి విశ్వాసనీయ సమాచారం మేరకు రెడ్డి శేఖర్‌ను బుధవారం రాత్రి అల్వాల్‌లోని డాల్ఫిన్ వైన్ షాప్ సమీపంలో అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించగా అసలు విషయం ఒప్పుకున్నట్లు ఏ సి పి తెలిపారు. దొంగిలించిన గొలుసును ముత్తూట్ ఫైనాన్స్ లో కుదువ పెట్టి 2 లక్షల 10 వేలు తీసుకున్నట్లు నిందితుడు ఒప్పుకున్నాడని నిందితుడి నుంచి బంగారు గొలుసుతో పాటు చోరీకి వాడిన బైక్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించామని ఏసిపి తెలిపారు. మూడు రోజులలో కేసును చాకచక్యంతో చేదించిన నేరేడ్మెట్ సిఐ,ఎస్ఐలను,క్రైమ్ సిబ్బందిని ఏసిపి అభినందించారు.

# వెలుగుమట్లలో బాధితులందరికీ ఇల్లు నిర్మించకపోతే తుమ్మల ను రాజకీయ సమాధి చేస్తాం డా విశారదన్ మహరాజ్.

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: : టిటిడిసి మీటింగ్ కాల నందు కే.కృష్ణారావు అధ్యక్షతన వెలుగుమట్ల భూదాన భూమిలో ప్రభుత్వం ప్రకటించిన 729 ఇళ్లను నిర్మించాలని సదస్సు నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ విశారదన్ మారాజు మాట్లాడుతూ మేము చేసిన మహాధర్నా సుదీర్ఘమైన అమర నిరాహార దీక్షల పోరాట ఫలితంగా వెలుగుమట్లలో ప్రభుత్వం 311 మందికి పట్టాలు ఇవ్వడం జరిగినది. 101 మందిని గ్రామాల్లో ఇందిరమ్మ స్కీమ్ ఇవ్వటం 317 మంది అనర్హులుగా తేల్చడం అంటే 400 మంది బాధితులకు అన్యాయం చేయడమే . ప్రభుత్వం వివరించిన ఈ తీరు విషాదకరమని అందుకే మరో ఉద్యమాన్ని రూపొందించి 729 పక్కాభవనాలు వెలుగుమట్ల భూదాన భూమిలో నిర్మించేదాకా మా పోరాటం కొనసాగుతుంది అన్నారు . తుమ్మల నాగేశ్వరరావు ఈ బాధితులకు న్యాయం చేయకపోతే ఈ బాధితులే నీకు రాజకీయ సమాధి చేస్తారు అని అన్నారు . ఈ దేశమే ఉనికి పోయే మరో ఉద్యమాన్ని చేసి రేవంత్ రెడ్డి మెడలోంచి అయినా సరే వెలుగుమట్లలో సంపూర్ణ వెలుగు సాధిస్తామన్నారు . బీసీ ఎస్సీ ఎస్టీ జేసి రాష్ట్ర కార్యదర్శి పొడకంటి రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం కూల్చిన ఇళ్లను వారు చేసిన పంచనామాలు తవకలు ఉన్నాయి కనుక బాధితులే న్యాయ నిర్ణేతలుగా ఏర్పడి నిజనిర్ధారణ కమిటీ ఒకటి నిర్వహించుకొని



నిజమైన అర్హులను 729 మందిని గుర్తించడం జరిగినది గుర్తించిన బాధితులు 729 మందికి వెలుగుమట్లలో పక్కా భవనాలు కట్టించాలి అని అన్నారు. కొంతమంది బ్రోకర్లు ప్రజల వద్ద డబ్బులు దండుకొని మీకు కూడా ఇల్లు ఇప్పిస్తామని వారిని వెంట వేసుకొని తిరుగుతున్నారు నిజమైన అర్హులకు అన్యాయం చేసే ఆలోచనతో ఆ దుర్మార్గులు పనిచేస్తున్నారు కనుక ప్రభుత్వం వారి ఆస్తులను జప్తి చేసి డబ్బులు కట్టి నష్టపోయిన వారిని తిరిగి చెల్లించి వారికి ఆ విధమైన న్యాయం చేయాలని అన్నారు. భూధన భూమిలో ప్రభుత్వ కార్యాలయాలు కట్టే ప్రయత్నం చేస్తుందని వెంటనే అలాంటి ఆలోచనలు ఉపసంహరించుకోవాలని 729 మంది బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగుమట్ల బోధన బాధితుల నిజమైన కమిటీ కన్వీనర్ ఉదయ్ అమిత్ నవ్య పాషా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా నాయకులు బండి నాగేశ్వరరావు మేడి బసవయ్య లక్ష్మి తదిరులు పాల్గొన్నారు .



# భాజాపాపార్టీ,కిసాన్ మోర్చాలఆధ్వర్యంలో ఐకెపి,పిఏసిఎస్సి సెంటర్ల సందర్శన

క్రైమ్ మిర్రర్ వలిగొండ: భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో నాగారం గ్రామంలో వడ్లు కొనుగోలు సెంటర్ ను సందర్శించడం జరిగింది.అక్కడ రైతులు పడుతున్న అనేక ఇబ్బందులను వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది.ముఖ్యంగా రైతులు వారి దృష్టికి తీసుకువచ్చిన విషయాలు మిల్లర్లు ధాన్యాన్ని దించుకోకపోవడం. కారణం ఏమనగా ధాన్యంలో తాలు,నూక శాతం ఎక్కువగా ఉందని,అందుకుగాను ప్రతి బస్తాకు రెండు కిలోల తరుగు చేస్తున్నారని వారు తెలియజేయడం జరిగింది.ఇప్పటికే ఐకెపి సెంటర్లలో 41 కిలో 500 గ్రాములు ప్రతి బస్తా తూకం వేసిన,మరల నూక శాతం పేరుతో బస్తాకు రెండు కిలోల తరుగు చేయడం జరుగుతుందని, లోడుతో వెళ్లిన లారీలను అన్లోడ్ చేసుకోకుండా అక్కడే వెయిటింగ్ చేయించడం వలన , లారీలవారు రైతుల వద్ద వెయిటింగ్ చార్జీలు వసూలు చేయడం జరుగుతుంది.లారీ యజమానులు అందరూ సిండికేట్ అయి తమకు అనుగుణంగా ఉన్న వారి యొక్క ధాన్యం బస్తాల వద్దకు లారీలను పంపడం జరుగుతుందని రైతులు వివరించడం జరిగింది.ఈ అన్ని విషయాల పైన అక్కడ ఉండే ఐకెపి నిర్వాహకురాలను ఆరా తీయగా, మిల్లర్లు తెలియజేసిన విషయాలను మేము రైతులకు చెప్తున్నామని,మాకు ఎలాంటి సంబంధం లేదనితెలియజేయడం జరిగింది.ఇట్టి విషయాన్ని స్థానిక ఎమ్మార్వో దృష్టికి తీసుకువెళ్లగా వారు మిల్లర్లతో,లారీల యజమానులతో మాట్లాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూస్తానని భారతీయ జనతా పార్టీ నాయకులకు తెలియజేయడం జరిగింది.భారతీయ జనతా పార్టీ నాయకులు ఎక్కడ రైతుకు ఇబ్బంది జరిగిన స్థానిక తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బంధారపు లింగస్వామి, రాజకొండ కృష్ణ, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మందుల లక్ష్మి, మంద నరసింహ,బిజెపి మండల పదాధికారులు మందుల నాగరాజు, మందడి రంజిత్ రెడ్డి, గంగాధరీ దయాకర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొత్త రామచంద్రం యాదవ్,బూత్ అధ్యక్షులు గొలనుకొండ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మే 20న మెడికల్ దుకాణాలు బంద్

ఆత్మకూరు(ఎం),మే14/క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కేంద్రంలో మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో మండల మరియు గ్రామ ప్రజలకు కస్టమర్ దేవుళ్లకు విన్నపం మే 20 బుధవారం రోజున(ఇూఞజణ) ఆల్ ఇండియా కెమిస్ట్రీ సమ్మె పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ బంద్ పిలుపు మేరకు మండలంలో గల 17 మెడికల్ షాపులు బంద్ కు పిలుపు నివ్వడం జరుగుతుంది.కావున కస్టమర్ దేవుళ్ళు సహృదయంతో అర్థం చేసుకొని మెడికల్ దుకాణాలు బందుకు సంపూర్ణ మద్దతు ఇవ్వగలరని కోరుచున్నాము.దయచేసి మీకు కావలసిన షుగర్ బిపి మరియు అత్యవసర మందులు సమకూర్చుకోగలరని మనవి చేయుచున్నామని అన్నారు. మండలంలో గల డాక్టర్లు ఆర్ఎంపీలు వారికి కావలసిన మందులు మే 20 బుధవారం మెడికల్ షాపులు బంద్ కావున ముందుగా మందులు సమకూర్చుకోగలరు.